# BOARD OF SECONDARY EDUCATION (TS)

## SUMMATIVE ASSESSMENT – II

## TENTH CLASS TELUGU MODEL PAPER

## PAPER - I

సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40

సూచనలు: i) మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2.30 గంటలు జవాబులు రాయడానికి సమయం కేటాయించారు.

ii) పార్టు - A ప్రశ్నలకు జవాబుపత్రంలో సమాధానాలు రాయాలి.

iii) పార్టు - B ప్రశ్నలకు అదే జవాబుపత్రంలో జవాబులు రాసి, జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 30

**I. స్వీయరచన** (30 మార్కులు)

**అ) కింది ప్రశ్నలకు అయిదు వాక్యాల్లో జవాబులు రాయండి.** 4 × 3 = 12

**1.** వీరు వీరులు పరార్థుల్ తెల్గు జోదుల్ బళా – సమర్థిస్తూ రాయండి.

**2.** గోలకొండ పట్టణంలోకి రాకపోకల విషయంలో ఎందుకు జాగ్రత్తలు వహించేవారు?

**3.** డా. సి. నారాయణ రెడ్డి రచనా శైలిని తెలపండి.

**4.** ఇంట్లో మాట్లాడే భాష వేరు – బడిలో చదివే భాష వేరు అన్న సామల గారి మాటలపై మీ అభిప్రాయం రాయండి.

**ఆ) కిందివాటిలో ప్రతిభాగం నుంచి ఒక ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబులు రాయండి.** 3 × 6 = 18

**5.** ఆకలికి, కోపానికి ఉన్న సంబంధాన్ని 'భిక్ష' పాఠం ఆధారంగా వివరించండి.

**(లేదా)**

'తల్లి ఒడి వంటి పల్లె సీమలు' – అని తెలిపిన అలిశెట్టి ప్రభాకర్ మాటలను అనుసరించి పల్లె గొప్పదనాన్ని వివరించండి.

**6.** 'కొత్త బాట' పాఠం ఆధారంగా మీరు గ్రహించింది ఏమిటో రాయండి.

**(లేదా)**

చార్‌మినార్ కథలు కేవలం కథలు కావు. వాస్తవ జీవితాల సామాజిక పరిణామాల సామాజిక చరిత్రను నిక్షిప్తం చేశాయి. అది ఎలానో వివరించండి.

**7.** సీతాన్వేషణలో హనుమంతుడి పాత్ర ఎలాంటిదో రాయండి.

**(లేదా)**

సమున్నత సమాజ నిర్మాణానికి రామాయణం ఏ విధంగా తోడ్పడుతుందో విశ్లేషించండి.

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మార్కులు: 10

## II. పదజాలం

**అ) కింది పదాలకు సొంతవాక్యాలు రాయండి.** $2 \times 1 = 2$

1) అపారం

2) పంగనామం

**ఆ) కిందివాక్యాల్లో గీత గీసిన పదాలకు సరైన అర్థాన్ని గుర్తించండి.** $4 \times \frac{1}{2} = 2$

**3.** దీపావళి పండుగ రోజు <u>విభావళి</u> బాగుంది. ( )

అ) టపాసుల వరుస ఆ) కాంతుల వరుస

ఇ) పాయసం ఈ) విద్యుత్ దీపాలు

**4.** జాతరలో వనజ <u>సూడిగములు</u> కొన్నది. ( )

అ) బొమ్మలు ఆ) గాజులు ఇ) దుస్తులు ఈ) తీపి పదార్థాలు

**5.** <u>ధృతి</u> కలిగి ఉండాలి. ( )

అ) అసూయ ఆ) ధైర్యం ఇ) ఈర్ష్య ఈ) భయం

**6.** నగరంలో <u>హర్మ్యాలు</u> చాలా ఉన్నాయి. ( )

అ) ఎత్తయిన మేడ ఆ) పూరిగుడిసెలు ఇ) మురికి కాలువలు ఈ) రేకుల షెడ్లు

**ఇ) కింది పర్యాయపదాలను అడిగిన విధంగా గుర్తించండి.** $4 \times \frac{1}{2} = 2$

**7.** సమరం పదానికి పర్యాయపదం కానిది ఏది? ( )

అ) యుద్ధం ఆ) పోరాటం ఇ) సరిహద్దు ఈ) సంగ్రామం

**8.** వడుగు, వర్ణి, బ్రహ్మచారి పదాలకు సరిపోయే పర్యాయపదం? ( )

అ) ఉపనీతుడు ఆ) స్నేహితుడు ఇ) కేశవుడు ఈ) బ్రాహ్మణుడు

**9.** హాటకం పదానికి పర్యాయ పదాలు? ( )

అ) హొన్ను, కాంచనం ఆ) సంతోషం, ఆనందం

ఇ) ఏనుగు, కరి ఈ) దారి, మార్గం

**10.** తెలంగాణ కోసం ఎంతోమంది తమ జీవితాలను <u>త్యాగం</u> చేశారు. గీత గీసిన పదానికి పర్యాయ పదాలు గుర్తించండి. ( )

అ) పోరాటం, యుద్ధం ఆ) పూర్తిగా, సొంతం

ఇ) ఈవి, ఈగి ఈ) మొత్తం, అంతా

**ఈ) నానార్థాలను అడిగిన విధంగా గుర్తించండి.** $2 \times \frac{1}{2} = 1$

**11.** వంశం, జాతి, ఇల్లు అనే పదాలకు సరిపోయే నానార్థ పదం ఏది? ( )

అ) శరీరం ఆ) మేఘం ఇ) కీర్తి ఈ) సంపద

**12.** 'వర్షము' అనే పదానికి నానార్థాలు గుర్తించండి. ( )

అ) చినుకు, గొడుగు ఆ) వాన, సంవత్సరం

ఇ) రుచి, శుభ్రం ఈ) కొమ్మ, సమూహం

**ఉ.** **కింది వాక్యాల్లో గీత గీసిన పదాలకు ప్రకృతులకు వికృతులు - వికృతులకు ప్రకృతులను గుర్తించండి.** $4 \times \frac{1}{2} = 2$

**13.** సందేహం వీడి ముందుకు వెళ్లాలి. ( )

అ) సందియం ఆ) సంద ఇ) సదేహ ఈ) సంజియ

**14.** రాజు ఆజ్ఞ ప్రకారం భటులు పని చేశారు. ( )

అ) ఆన ఆ) ఆజన ఇ) ఆంగ్న ఈ) ఆమ్న

**15.** చెరువు ఊరికి ఆధారం. ( )

అ) ఆదరణ ఆ) ఆదరువు ఇ) ఆదా ఈ) అద్దెరువు

**16.** సత్తి సామర్థ్యాలు సంపాదించుకోవాలి. ( )

అ) సత్యం ఆ) సత్తువ ఇ) శక్తి ఈ) సంపద

**ఊ)** **వ్యుత్పత్త్యర్థాలను గుర్తించండి.** $2 \times \frac{1}{2} = 1$

**17.** త్రివిక్రముడు – పదానికి వ్యుత్పత్త్యర్థం. ( )

అ) ముల్లోకములను ఆక్రమించనివాడు ఆ) ముల్లోకాలను చుట్టివచ్చినవాడు

ఇ) ముల్లోకములను ఆక్రమించినవాడు ఈ) ముల్లోకాలను చూసి మురిసేవాడు

**18.** కమలం నందు పుట్టినవాడు – వాక్యానికి సరిపోయే పదం? ( )

అ) పారాశర్యుడు ఆ) నీరజభవుడు

ఇ) విశ్వంభరుడు ఈ) వేదవ్యాసుడు

## పదజాలం – సమాధానాలు

**సొంతవాక్యాలు:**

**1.** **అపారం:** భారతదేశంలో విజ్ఞానవంతులు అపారంగా ఉన్నారు.

**2.** **పంగనామం:** అప్పులు తీసుకున్న రాజు పంగనామం పెట్టి పారిపోయాడు.

3–ఆ; 4–ఆ; 5–ఆ; 6–అ; 7–ఇ; 8–అ; 9–అ; 10–ఇ; 11–అ; 12–ఆ; 13–అ; 14–అ; 15–ఆ; 16–ఇ; 17–ఇ; 18–ఆ.